క్లుప్తంగా

సీపీఆర్‌పై అవగాహన



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ బృందం

మఠంపల్లి : మండలంలోని నాగార్జున సిమెంట్ (ఎన్‌సీఎల్) పరిశ్రమలో స్థానిక కేఆర్‌ఆర్ వైద్యశాల ఆధ్వర్యంలో నల్గొండ రెడ్ క్రాస్ సొసైటీ వైద్య బృందం కార్మికులు, ఉద్యోగులకు సీపీఆర్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గుండెపోటు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కాగా ఈ శిబిరాన్ని పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ బృందం సభ్యులు రమణ, కోటిరెడ్డి, కోటేశ్వరి, సతీష్‌కుమార్, పరిశ్రమ అధికారులు దస్తగిరి రెడ్డి, డాక్టర్ శ్రీహరిరావు పాల్గొన్నారు.

15న డయాలసిస్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ఏరియా హాస్పిటల్‌లో డయాలసిస్ బ్లాక్ నిర్మాణానికి హాస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం శంకుస్థాపన చేయనున్నట్లు ఆ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఇంటర్ విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : ఇటీవల విడుదలైన ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో హుజూర్‌నగర్‌కు చెందిన ధూళిపాల లోకేశ్ 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించాడు. దీంతో శనివారం సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు జడ శ్రీనివాస్, జడ వెంకన్నలు లోకేష్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

యువత అన్ని రంగాల్లో ముందుండాలి

హుజూర్‌నగర్ : మున్నూరు కాపు యువకులు అన్ని రంగాల్లో ముందుండాలని మున్నూరు కాపు యువజన మండలి జిల్లా అధ్యక్షుడు ఎస్.సందీప్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్నూరు కాపు నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ప్రభుత్వం రూ.వేయి కోట్లతో ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎ.నవీన్, టి.శ్రావణ్‌కుమార్, డి.శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కె.శేఖర్, గోపి, సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీసుల కళాజాత



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

మఠంపల్లి : మండలంలోని క్రిష్టాతండాలో శనివారం రాత్రి పోలీసుల కళాజాత బృందం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్‌ఐ ఇరుగు రవి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు గిరిజనులకు సైబర్ నేరాలు, షీటీం, మానవ అక్రమ రవాణ, లింగ వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సర్పంచ్ రామారావు, సూర్యాపేట షీ టీం ఎస్సై బాలునాయక్, ఏఎస్‌ఐ సైదులు, హెడ్ కానిస్టేబుళ్లు ఎల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, గణేష్, రవీందర్‌రెడ్డి, కళాకారులు యల్లయ్య, గోపయ్య, చారి, క్రిష్ణ, నాగార్జున గ్రామస్తులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మేళ్లచెరువు : మండలంలోని వెల్లటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన కఠమహేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఎమ్మెల్యే సైదిరెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి, పిల్లుట్ల రఘు, సాముల జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైదులుకు నివాళి


మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు పొదిల సైదులు (65) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో సీపీఎం నాయకులు, కార్యకర్తలు శనివారం సైదులు మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. సీపీఎం సీనియర్ నాయకులు సైదులు, శాగంరెడ్డి జగన్‌మోహన్ రెడ్డి, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్, తిరుపతయ్య, రాము, వెంకటరెడ్డి, కోటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బోర్డు పెట్టారు.. నిఘా మరిచారు

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన కోదాడ పెద్ద చెరువు కట్ట
- ఖాళీ మద్యం సీసాలు పగులగొట్టి వెళ్తున్న అల్లరిమూకలు
- కొరవడిన పోలీసుల నిఘా
- ఇబ్బందులు పడుతున్న పాదచారులు



పోలీసులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు



చెరువు కట్టపై పగులగొట్టిన సీసాలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని అనంతగిరి రోడ్డులో గల పెద్దచెరువు కట్ట అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. మందుబాబుల విందులు, చిందులకు నిలయమైంది. కట్టపై పోలీసుల నిఘా కొరవవడంతో అల్లరిమూకలు రెచ్చిపోతున్నారు. అయితే మిషన్ కాకతీయ పనులు పూర్తిచేయడంతో చెరువు కట్ట విశాలంగా మారి ఆహ్లాదకరంగా ఉంది. దీంతో పాటు పట్టణ శివారు కావడంతో అటువైపు పెద్దగా ఎవరూ రాకపోవడం, వచ్చినా అక్కడ జరిగేటటువంటి కార్యకలాపాలను పట్టించుకోకపోవడంతో మద్యం తాగేందుకు, దావత్‌లు చేసుకునేందుకు స్థావరంగా మారింది. ఇదిలా ఉండగా నాలుగేళ్ల కిందట చెరువులో పడి నలుగురు విద్యార్థులు మృతి చెందిన సమయంలో కట్ట చుట్టూ రక్షణగా కంచె ఏర్పాటు చేస్తామని నాడు అధికారులు, ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చి నెరవేర్చకుండా మరిచిపోయారు. అయితే మిషన్ కాకతీయ పనుల పూర్తయిన తర్వాత కట్టపైకి ద్విచక్ర వాహనాలు, కార్లు కూడా వెళ్లే విధంగా తయారైంది. కట్ట విశాలంగా ఉండటంతో ఎవరూ కనిపించకుండా ఉండేవిధంగా గుట్టలు కూడా ఉన్నాయి. ఇదే అదునుగా భావించిన అనేక మంది ఇక్కడకు చేరుకుని పలు రకాల అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి వచ్చిన వారికి ఇబ్బందిగా మారుతోంది. కట్టపై సమ్మ గుడి నుంచి ఖానాపురం వైపు ఉన్న ర్యాంపు వరకు ఉన్న కట్టపై పడి ఉన్న మద్యం సీసాలు, సీసా ముక్కలు చూస్తుంటే ఇక్కడి పరిస్థితి స్పష్టంగా అర్థమవుతోంది.

నిఘా ఏదీ..

పెద్దచెరువు కట్ట పరిసర ప్రాంతంలో పోలీసుల నిఘా లేకపోవడంతోనే అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా నిఘా పెట్టి గస్తీ నిర్వహించాలని పట్టణవాసులు కోరుతున్నారు. పోలీసుల నిఘా ఉంటే పార్టీలు, మద్యం తాగడానికి వచ్చే వారు భయపడతారని అంటున్నారు. దీంతో ప్రమాదాలు జరగకుండా ఉంటాయని చెబుతున్నారు.

ట్యాంక్ బండ్‌గా మారేదెప్పుడో..

మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా కోదాడ పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తామని ప్రజాప్రతినిధులు, అధికారులు అనేకసార్లు హామీ ఇచ్చారు. రూ.3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన కట్ట వెడల్పు, మట్టి పూడికతీత పనులు కూడా పూర్తయ్యాయి. కానీ మినీ ట్యాంక్ బండ్ చేసే విషయాన్ని మాత్రం మరిచిపోయారు. కట్టపై మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విద్యుత్ లైట్లు, సేదతీరేందుకు బల్లాలు ఏర్పాట్లు చేశారు. కానీ ఆ బల్బులు మూనాళ్ల ముచ్చటగానే మిగిలిపోగా వేసిన బల్లాలో చాలావరకు అల్లరిమూకలు విరగొట్టారు. ప్రస్తుతం అక్కడ నిర్మించిన లింగమంతుల ఆలయం వద్దకు ప్రతిరోజూ భక్తులు వస్తున్నారు. కావున చెరువుకట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చి ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తే పట్టణ ప్రజలకు ఆటవిడుపుగా ఉంటుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద చెరువును ట్యాంక్‌బండ్‌గా మార్చే విషయంలో శ్రద్ధ చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

చెరువు కట్టపై నిఘా పెడతాం



కోదాడ పెద్ద చెరువు కట్టపై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కట్టపై మద్యం తాగి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటాం. సిబ్బందిని పంపించి కట్టవైపు నిఘా పెంచుతాం.
– ఆంజనేయులు సీఐ, కోదాడ పట్టణం

నాల్గవ రోజు ప్రశాంతంగా ఎంసెట్

కోదాడఅర్బన్ : కోదాడలో శనివారం ఎంసెట్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం షిఫ్ట్‌లో 104 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 103 మంది హాజరయ్యారు. ఒకరు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఇదే కళాశాలలో మధ్యాహ్నం షిఫ్ట్‌లో 104 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 101 మంది విద్యార్థులు హాజరవ్వగా ముగ్గురు గైర్హాజరయ్యారని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు. కాగా సన ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 104 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 103 మంది పరీక్ష రాసినట్లు, ఒకరు గైర్హాజరయ్యారని, అదేవిధంగా మధ్యాహ్నం 104 మంది విద్యార్థులకు 103 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒక్కరు గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్ర చీఫ్ సూపరింటెంట్ గాంధీ తెలిపారు.

అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో..

అనంతగిరి : మండలంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాల్గవ రోజు ఎంసెట్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొదటి విడతలో 207 మంది విద్యార్థులకు గాను 203, రెండవ విడతలో 207 మంది విద్యార్థులకు గాను 204 మంది విద్యార్థులు హాజరుకాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు.

కార్యకర్తలకు శశిధర్‌రెడ్డి పరామర్శ



సీతానగరంలో ఉపేందర్‌ను పరామర్శిస్తున్న శశిధర్‌రెడ్డి

మునగాల : మండలంలోని సీతానగరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు నెమ్మాది ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంటివద్ద చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి పరామర్శించారు. కాగా ఇదే గ్రామానికి చెందిన మరో కార్యకర్త సొంపంగు వెంకన్నను కూడా పరామర్శించారు. ఇద్దరికి చెరో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు చెవుల లక్ష్మయ్య, వి.లింగారెడ్డి, పత్తిపాక లక్ష్మీనారాయణ, శశిధర్‌రెడ్డి యువసేన నాయకులు రాయి రవి, సుధాకర్, గుండు సతీష్, యుగంధర్‌రెడ్డి, జిల్లేపల్లి వంశీ, మచ్చ వెంకటేష్, డి.లింగయ్య, పుల్లూరు రవి, సూర్యపల్లి నాగరాజు, సూరేపల్లి శ్రీకాంత్, పుల్లూరు బాలకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్య తీసుకోవాలి

నాగారం : మండలంలోని పసునూర్‌లో గొల్లకుర్మలకు బాసటగా నిలిచే తమ్మి చెట్లను తన స్వలాభం కోసం విక్రయించిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పసునూర్‌లోని ఊరకుంటలో ఉన్న తుమ్మ చెట్లను సర్పంచ్ వేర్పుల సాలయ్య గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా అమ్మడం హేయమైన చర్యని అన్నారు. అధికారులు సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు పండి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జేపీఎస్‌లను బెదిరించడం కేసీఆర్ అహంకారం



సమావేశంలో మాట్లాడుతున్న బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్

కోదాడరూరల్ : రెగ్యులరైజ్ చేయాలని సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరకుంటే తొలగిస్తామని సీఎం కేసీఆర్ బెదిరించడం ఆయన అహంకారానికి నిదర్శనమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం కోదాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదిహేను రోజులుగా సమ్మె చేస్తున్న జేపీఎస్, ఓపీఎస్‌ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. డెడ్‌లైన్ లోపు ఉద్యోగాల్లో చేరాలని లేకపోతే తొలగిస్తామని ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటంతోనే అభద్రతా భావంతో వరంగల్ జిల్లాలో సోని అనే కార్యదర్శి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఆమెది ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యనేనని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ కొండా బీమయ్య గౌడ్, కందుకూరి ఉపేందర్, పాతకొట్ల శ్రీనివాస్, అంతోటి జ్యోతి, కత్తి నాగబాబు, నాగయ్య, నెమ్మాది సురేష్ ఉన్నారు.

బ్రిజ్ భూషణ్ ఎంపీ సభ్యత్వాన్ని రద్దుచేయాలి



హుజూర్‌నగర్‌లో నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : మహిళా రేజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కె. శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.సూర్యనారాయణ కోరారు. బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై కేసు నమోదు చేయాలని కోరుతూ ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద చేస్తున్న ధర్నాకు మద్దతుగా సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం హుజూర్‌నగర్‌లో ప్లకార్డులు, నల్లకండువాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుండు వెంకటేశ్వర్లు, జక్కుల రమేష్, పి.వాసుదేవరావు, ఎస్.కృష్ణ, స్టాలిన్, శ్రీనివాస్, రమణ తదితరులు పాల్గొన్నారు.

కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



బరాఖత్‌గూడెంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ములకలపల్లి రాములు

మునగాల : ఉపాధి హామీ కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు కోరారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ఉపాధి పనులు చేసి మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం కూలి డబ్బులు చెల్లించకపోవడం సరైందని కాదన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం వారం రోజులలో కూలి డబ్బులు చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికారులు మాత్రం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో చట్టం అమలులో అనేక లోపాలు ఉన్నాయని విమర్శించారు. డబ్బు పంపిణీ విషయంలో స్లిప్పులు ఇవ్వని కారణంగా అవినీతి జరిగే అవకాశముందన్నారు. ఉపాధి పని ప్రదేశంలో సౌకర్యాలు అమలు చేయడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఉపాధి హామీ చట్టం ప్రకారం కూలీలకు సౌకర్యాలు కల్పించి వారం రోజులలో కూలి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కిన్నెర వెంకన్న కాంతారావు, ఉప్పలమ్మ, ఉపాధి హామీ మేట్లు, కూలీలు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న ప్రభుత్వం



చౌటపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు

మఠంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని జెడ్పీటీసీ జగన్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య అన్నారు. మండలంలోని చౌటపల్లి, బీల్యానాయక్‌తండా, బాడువాతండా తదితర గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మంజూరైన రూ.2 లక్షల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బాధితులకు వారు శనివారం పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కె.లక్ష్మీవెంకటనారాయణ, బానోతు కోటానాయక్, నరేష్, నాగిరెడ్డి, రంజాన్, శివారెడ్డి, బి.వెంకటరెడ్డి, కృష్ణానాయక్, రమేష్‌నాయక్, మోతీలాల్, సునీత, సోమా, మంగ్తా, రామారావు, బాబునాయక్, తదితరులున్నారు.

కర్ణాటక ప్రజల తీర్పు మార్పునకు నాంది

నేరేడుచర్ల : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు మార్పుకు నాంది అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక ప్రజలు ఎంతో విజ్ఞతతో తీర్పు ఇచ్చారని, దీంతో బీజేపీ మట్టికరిచిందన్నారు. బీజేపీ అపజయాల పరంపర దేశానికి మంచిదన్నారు. వచ్చే తెలంగాణ ఎన్నికల్లోనూ బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల, పట్టణ పార్టీ కార్యదర్శులు యల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రావుల సత్యం, లక్ష్మి, శ్రీను, వెంకన్న, మధార్ తదితరులున్నారు.

16న ఆలయ భూముల వేలం

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ భూములకు ఈ నెల 16న వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ అవుల సతీష్, దేవాదాయశాఖ ఈఓ శ్రీనివాస్ తెలిపారు. శనివారం నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో వారు విలేరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2023–2024 సంవత్సరానికి గాను ఈనెల 16న సీతారామచంద్రస్వామి ఆలయ భూములు 118 ఎకరాలను గాను కౌలు కోసం వేలం పాట వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ వైస్ చైర్మన్ మామిడి మల్లయ్య, ఆలయ కమిటీ డైరెక్టర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి వేడుకలు ప్రారంభం



మునగాల : హనుమాన్ జయంతి వేడుకల ప్రారంభోత్సవంలో మాలధారులు, భక్తులు



హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చిలుకూరు : మండల వ్యాప్తంగా ఆదివారం జరిగే హనుమాన్ జయంతికి ఆంజనేయస్వామి దేవాలయాలను ముస్తాబు చేశారు. దేవాలయాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అన్నదాన కార్యక్రమాలకు ఏర్పాట్లు చేశారు. చిలుకూరు కాలువ ఒడ్డున గల అభయాంజనేయ స్వామి దేవాలయం, బస్టాండ్ సెంటర్‌లో గల వీరాంజనేయస్వామి దేవాలయాల్లో, నారాయణపురం ఆంజనేయస్వామి దేవాలయాలతో పాటు ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

కరపత్రం ఆవిష్కరణ

కోదాడఅర్బన్ : పట్టణంలోని బ్రహ్మంగారి దేవాలయంలో వేంచేసియున్న అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంతో పాటు హనుమ జయంతి వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు తెలిపారు. శనివారం వార్షికోత్సవ కరపత్రాలను ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించి మాట్లాడారు. ఆదివారంతెల్లవారు జాము నుంచి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, సింధూరాభిషేకం, ఆకుపూజ, పుష్పాలంకరణ, హనుమాన్ హోమం, మహార్నివేదన, భక్తులకు తీర్థప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : హనుమాన్ జయంతి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

హనుమాన్ జయంతి వేడుకలకు సిద్ధం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలకు దేవాలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఇందులో భాగంగా శనివారం హనుమాన్ మాలధారులు, భక్తులు ప్రారంభోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. కాగా కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ దేవాలయంలో స్వామివారు దక్షిణముఖంగా వెలిశారు. అరుదుగా ఉండే దక్షిణముఖం ఆలయాల్లో ఈ ఆలయం ప్రత్యేకమైనది. కాగా ఆదివారం జయంతి రోజున 108 పర్యాయాలు హనుమాన్ చాలీసా, లక్ష తమలపాకుల పూజ, లక్ష మల్లెపూల అర్చన, అన్నాభిషేకం నిర్వహించడం ప్రత్యేకతని ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకుడు తెలిపారు. జయంతి సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఈ వేడుకలకు పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు.



చిలుకూరులో ముస్తాబైన అభయాంజనేయస్వామి ఆలయం

హనుమాన్ ఆలయంలో పూజలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం సుప్రభాతసేవ, స్వామివారికి అభిషేకం, ఆకుపూజ, తదుపరి ఆరగింపు, మంగళాశాసనం, తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, సైదయ్య, రాఘవయ్య, సైదమ్మ, సుందరయ్య, వెంకటేశ్వరరావు, సోమయ్య, అర్చకులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్‌దే విజయం

- మాజీ ఎమ్మెల్యే పద్మావతి



హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి, నాయకులు, కార్యకర్తలు

హుజూర్‌నగర్ : రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అధ్యక్షతన ఇందిరా సెంటర్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో వచ్చిన ఫలితాలే తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యరగాని నాగన్న, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, బాచిమంచి గిరిబాబు, కుక్కడపు మహేష్, చెక్కర వీరారెడ్డి, శివరామ్ యాదవ్, జక్కుల మల్లయ్య, సంపత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించడంతో శనివారం కోదాడ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, పారా సీతయ్య, కందుల కోటేశ్వరరావు, గరిణే శ్రీధర్, గంధం యాదగిరి, కోటిరెడ్డి, సుబ్బారావు, బాల్‌రెడ్డి, బాగ్దాద్, షాబుద్దీన్ తదితరులు ఉన్నారు.

కోదాడరూరల్ : కర్ణాటకలో కాంగ్రెస్ విజయంపై గుడిబండలో నిర్వహించిన కాంగ్రెస్ సంబరాల్లో మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి మాటాడారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, రఫీ, పులి రాజారావు, ప్రసాద్‌రెడ్డి, వెంకయ్య, నాగయ్య, సైదులు, శ్రీను ఉన్నారు.

రామలక్ష్మీపురంలో కాంగ్రెస్ సంబరాలు

మండలంలోని రామలక్ష్మీపురంలో పార్టీ నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. సీనియర్ నాయకులు అన్నెం పాపిరెడ్డి, కొప్పుల లక్ష్మారెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వీరనాగిరెడ్డి ఉన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి అన్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రకాశ్, జితేందర్‌రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, పిచ్చిరెడ్డి, సురేష్‌రెడ్డి, శ్రీను, నగేష్, రామకృష్ణ, సైదానాయక్, పాండునాయక్, కోటేశ్వర్‌రావు, అజయ్ తదితరులున్నారు.

గరిడేపల్లి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సాధించడంతో శనివారం మండలంలోని కీతవారిగూడెంలో సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జుట్టుకొండ సత్యనారాయణ, నాయకులు బి.అంజయ్య, పి.వీరస్వామి, మట్టయ్య, నాగుల్‌మీరా, నరసయ్య, సైదులు, కిరణ్, వెంకటేశ్వర్లు, సురేష్, రామయ్య, కనకయ్య తదితరులు ఉన్నారు.

గరిడేపల్లి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పైడిమర్రి రంగనాథ్, మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, నాయకులు బండ నర్సిరెడ్డి, పెండెం ముత్యాలు, గుండు సైదులు, లక్ష్మారెడ్డి, వీరస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రూప్‌సింగ్, కృష్ణ, జగన్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో విజయోత్సవ ర్యాలీ

మునగాల : కర్ణాటకలో అసెంబ్లీ ఎన్నికలలో జాతీయ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం మండల కేంద్రంలోని గణపవరం క్రాస్ రోడ్డులో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొప్పుల జైపాల్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, భీమపంగు శంకర్, కాసర్ల కోటేశ్వరరావు, ఈదారావు, రషీద్, చిన్నా, వెంకట్, మండవ శ్రీనివాస్‌గౌడ్, వీరస్వామిగౌడ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నడిగూడెం : కర్ణాటక శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంపై శనివారం మండల కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, కార్యదర్శి వేపూరి సుధీర్, సర్పంచ్ నీలిమా గాంధీ, ఎంపీటీసీ శ్రీనివాస్, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో శనివారం చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావు, సర్పంచ్ కొడారు బాబు, యడవెల్లి పుల్లారావు, కొల్లు నాగయ్య, సొందుమియా, వెంకటయ్య, నరసింహారావు, విజయ్‌శేఖర్, బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో మఠంపల్లిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, ఆదూరి కిషోర్‌రెడ్డి, బచ్చలకూరి బాబు, అరుణాసైదులు, సక్రునాయక్, వెంకటేశ్వర్లు, గురువయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ విజయంపై హర్షం

అనంతగిరి : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంపై శనివారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి, గునుకుల గోపాలరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, బాణోతు బాబునాయక్, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, షేక్ నాగుల్ మీరా తదితరులు ఉన్నారు.